క్లుప్తంగా

లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక




అధ్యక్షుడు వెంకటేశ్వరరావు కార్యదర్శి రమేష్

వైరా: వైరా లయన్స్‌క్లబ్ 2004–25 నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బాలాజీ టవర్స్‌లో నిర్వహించిన క్లబ్ బోర్డు ఆఫ్ డైరక్టర్స్ సమావేశంలో నూతని కమిటీని ప్రకటించారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా చింతలపూడి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా అబ్బూరి రమేష్, ఉపాధ్యక్షుడిగా కొల్లారాంబాబు, కోశాధికారిగా మరికంటి రాంగోపాల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వైరా లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు మరింత విస్తృత పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, పి ఉపేందర్‌రావు, లగడపాటి ప్రభాకర్, చింతోజు నాగేశ్వరరావు, చింతనిప్పు వెంకటయ్య, మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, పెరుమాళ్ల కృష్ణమూర్తి, వాసు, ప్రసాద్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

హోమియో ఆస్పత్రికి మైక్ సెట్ వితరణ

మధిర: మధిర పట్టణంలోని ఉచిత హోమియో ఆస్పత్రికి ఇల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలకుమారి, మూర్తి దంపతులు మైక్ సెట్‌ను వితరణ చేశారు. ఆదివారం హాస్పిటల్ భవన నిర్మాణదాత కుందా నాగభూషణంకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో హోమియో హాస్పిటల్ నిర్వాహకులు సంక్రాంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దాతలు, వాలంటీర్ల సహకారంతోనే ఉచిత హోమియో హాస్పిటల్ నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. హాస్పిటల్ అవసరాలకు సకాలంలో స్పందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరరావు, హాస్పిటల్ నిర్వాహకులు కిలారు కామేశ్వరరావు, కడియాల కుటుంబరావు, వాలంటీర్లు షేక్ ఫరీదు, చేడే శ్రీనివాస్, మోహన్, సుగ్గల రామకృష్ణారావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చేడే సతీష్, బాచి తదితరులున్నారు.

కుట్టుమిషన్లు..

వైరా: వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గురు నిరుపేద మహిళలకు మూడు కుట్టుమిషన్లు వితరణగా అందజేశారు. స్థానిక బాలాజీ టవర్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పర్పుల్ డీఎస్‌పి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాసరావు దాతృత్వంతో ముగ్గురు మహిళలకు రూ.21 వేలు విలువ చేసే మూడు కుట్టుమిషన్లు అందజేశారు. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావు, సొసైటీ ఉపాధ్యక్షుడు చౌడవరపు బద్రీ నారాయణ, లయన్స్‌క్లబ్ బాధ్యులు చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, కొల్లా రాంబాబు, మరికంటి రాంగోపాల్, కొమిరిశెట్టి శ్రీధర్, నాగేశ్వరరావు, బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

సేవా సదనానికి సరుకులు..



నిత్యావసరాలు అందిస్తున్న దాతలు

మధిర: మధిర పట్టణంలోని మదర్ థెరిస్సా సేవా సదనం మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రానికి ఆదివారం పట్టణానికి చెందిన కొలగాని శ్రీనివాసరావు–కళావతి దంపతులు నిత్యావసర సరుకులను వితరణ చేశారు. ఆదివారం వివాహ వార్షికోత్సవం సందర్భంగా సరుకులను నిర్వాహకులకు అందజేశారు. వితరణ తీరును సేవా సదనం నిర్వాహకులు అభినందించారు.

వికసించిన మే పుష్పం..



సత్తుపల్లిరూరల్: ఏడాదికి ఒకసారి మాత్రమే వికసించే మే పుష్పం ఆకట్టుకుంది. పట్టణంలోని రామాలయం రోడ్డుకు చెందిన మందపాటి మమంద్రారెడ్డి, రాజీవ్‌రోడ్‌లోని రామిశెట్టి సుబ్బారావుల నివాసాలలో ఆదివారం ఈ మే పుష్పం వికసించింది.

చప్టాలతో.. తప్పని తిప్పలు!

- అభివృద్ధికి నోచుకోని లోలెవల్ వంతెనలు, చప్టాలు
- జిల్లాలో వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఇబ్బందులు
- వర్షాలు వస్తే రాకపోకలు బంద్
- నిధుల కోసం ఎదురుచూపులు



వైరాలో స్నానాల లక్ష్మీపురం గ్రామం వద్ద పెండింగ్‌లో ఉన్న వంతెన పనులు

వైరా: వర్షాకాలంలో ప్రతి ఏడాది లోలెవల్ వంతెనల వల్ల ఆయా గ్రామాల మధ్య ఉన్న చప్టాల పైకి వాగులో నుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు ఇబ్బందిగా మారింది. ఆయా గ్రామాల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ప్రతిపాదనలు పంపి చేతులు దులుపుకుంటున్నారు. కానీ నిధులు మంజూరి కాకపోవడంతో సమస్య పరిష్కారం కావడంలేదు. జిల్లాలో వైరా, సత్తుపల్లి, మధిర, తల్లాడ, కొణిజర్ల, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, ఏన్కూరు, కారేపల్లి మండలాల పరిధిలో అనేక గ్రామాల మధ్య లోలెవల్ బ్రిడ్జిల వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాకాలంలో ఏకంగా రాకపోకలు నిలిచిపోవాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రమాదకరంగా చప్టాలు, వంతెనలు..

కొన్నేళ్ల క్రితం వాగులపై నిర్మించిన చప్టాలు, లోలెవల్ వంతెనలు ప్రమాదకరంగా మారాయి. వంతెనలు, చప్టాలపై గుంతలు ఏర్పడి ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వైరా మండల పరిధిలోని గ్రామాల మధ్యలోని వాగులు, చెరువు అలుగులపై నిర్మించిన వంతెనలు తక్కువ ఎత్తులో ఉండటంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. ప్రధానంగా మండలంలోని స్నానాల లక్ష్మీపురం–సిరిపురం గ్రామాల మధ్య, గన్నవరం–దాచాపురం గ్రామాల మధ్య, పుణ్యపురం–సిరిపురం గ్రామాల మధ్య, వల్లాపురం–పాలడుగు గ్రామాల మధ్య లోలెవల్ వంతెనలు ఉండటంతో ప్రతి ఏడాది ఇదే సమస్య నెలకొంది.

మండలాల వారీగా..

- సత్తుపల్లి మండలంలోని చెరుకుపల్లి–కిష్టారం మధ్య వాగుపై లోలెవల్ వంతెన, చెరుకుపల్లి–యాతాకాలకుంట గ్రామాల మధ్యగల గిన్నెల బోగు లోలెవల్ వంతెనపై వర్షపు నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోతాయి.
- కల్లూరు మండలంలోని కల్లూరు నుంచి రాళ్ళ బంజర గ్రామానికి వెళ్ళే రహదారిలో కల్లూరు పెద్దచెరువుకట్టపై నిర్మించిన వంతెన, పుల్లయ్య బంజర–కల్లూరు గ్రామాల మధ్య ఉన్న వంతెన, యర్రబోయినపల్లి–లింగాల గ్రామాల మధ్య వాగులపై నిర్మించిన వంతెనలపై రాకపోకలకు తరుచూ అంతరాయం కలుగుతోంది.
- వేంసూరు మండలంలోని ఆడసర్లపాడు–పెనుబల్లి మండలం కొండ్రుపాడు గ్రామాల మధ్య ఉన్న కట్టలేరు వాగుపై లోలెవల్ వంతెన, కందుకూరు–దుద్దెపూడి గ్రామాల మధ్య ఉప్పువాగు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.
- పెనుబల్లి మండలంలోని పెనుబల్లి–గంగదేవిపాడు, చీన్యా తండా–తాళ్ళ పెంట, మర్లకుంట–కేఎంబంజర, కెఎంబంజర–ఎల్‌ఎస్‌బంజర, కుప్పెనకుంట్ల–సీతారామపురం గ్రామాల మధ్య ఉన్న వాగులపై నిర్మించిన లోలెవల్ వంతెనల్లపై వరదనీరు ప్రవహించడం రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.
- తల్లాడ మండలంలోని బిల్లుపాడు–కొత్తవెంకటగిరి, బిల్లుపాడు–రామచంద్రాపురం, మంగాపురం–గొల్లగూడెం, నూతనకల్–వెంగన్నపేట, పినపాక–వెంకటాపురం గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ వంతెనలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి.
- కొణిజర్ల మండలం పల్లిపాడు–తీగల బంజర గ్రామాల మధ్య, మల్లుపల్లి–కొణిజర్ల గ్రామాల మధ్య, తుమ్మలపల్లి–అన్నవరం గ్రామాల మధ్య పగిడేరు పొంగి ప్రవహిస్తుండటంతో ప్రతి ఏడాది వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.
- ఏన్కూరు మండలం జన్నారం–అంజనాపురం గ్రామాల మధ్య నిమ్మవాగుపై బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది. రేపల్లెవాడ–నాచారం గ్రామాల మధ్య లోలెవల్ వంతెన వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది.
- కారేపల్లి మండలం పేరుపల్లి–మాదారం గ్రామాల మధ్య బుగ్గవాగు, కారేపల్లి–ఇల్లందు గ్రామాల మధ్య మద్దుల వాగు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది.



కొణిజర్లలో పల్లిపాడు–తీగల బంజర గ్రామాల మధ్య పొంగి ప్రవహిస్తున్న పగిడేరు వాగు(ఫైల్)



ఏన్కూరులో రేపల్లెవాడ–నాచారం గ్రామాల మధ్య పొంగి ప్రవహిస్తున్న వాగు (ఫైల్)

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..



నియోజకవర్గంలో ప్రధానంగా పల్లిపాడు – తీగల బంజర, జన్నారం – అంజనాపురం గ్రామాల మధ్య ఇప్పటికే ప్రతిపాదనలకు నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభిస్తాం. ఇబ్బందులు లేకుండా చూస్తాం. నియోజకవర్గంలో మిగిలిన గ్రామాల మధ్య ఉన్న సమస్యలు కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తా.
– మాలోత్ రాందాస్ నాయక్, ఎమ్మెల్యే, వైరా

వర్షాకాలంలో ఇబ్బందిగా మారుతుంది..



లోలెవల్ వంతెనల వల్ల వర్షాకాలంలో ప్రతి ఒక్కరికీ ప్రయాణాలు చేయాలంటే ఇబ్బందిగా మారుతుంది. ప్రభుత్వం ఇక్కడి సమస్యను పరిష్కరించాలి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి వర్షాకాలంలో పగిడేరు వాగు పొంగే విషయం తెలియకపోవడంతో వెనుకకు వెళ్లాల్సి వస్తుంది. శాశ్వత పరిష్కారం చూపించాలి.
– సంక్రాంతి చంద్రశేఖర్, లాలాపురం.

'మదన్‌లాల్ వైఖరి సరికాదు'



మాట్లాడుతున్న ఎంపీపీ శకుంతల

కారేపల్లి: మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్‌తో వైరా నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌కు తీవ్రనష్టం జరుగుతుందని సింగరేణి ఎంపీపీ మాలోత్ శంకుతల కిషోర్ విమర్శించారు. ఆదివారం కారేపల్లిలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తప్పుడు నివేదిక ఆధారంగా వైరా సీటు పొందిన మదన్‌లాల్ వైఖరి మూలంగా ఓడిపోయారన్నారు. 2014లో సీపీఎంలో ఉన్న మేము వైఎస్‌సీపీ అభ్యర్థిగా మదన్‌లాల్ వైరాలో పోటీ చేస్తే ఆయన గెలుపుకు కృషి చేశామని, గెలుపుకు కృషి చేసిన మాపై, ఇతర నేతలపై కేసు పెట్టించి ఇబ్బందులకు గురి చేశారన్నారు. తనను ఎమ్మెల్యే చేసి రాజకీయ భిక్షపెట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డినే మోసం చేసిన చరిత్ర మదన్‌లాల్‌కు ఉందన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ గ్రూపులను ప్రోత్సహించకుండా ప్రతి ఒక్కరికీ సమాన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మదన్‌లాల్ సూచించిన వ్యక్తులకే జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ పదవులను ఇచ్చారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బు కోసం ఎంపీ అభ్యర్థిని సైతం బ్లాక్‌మెయిల్ చేయటానికి పూనుకున్నాడని దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా నియమితులైన లకావత్ గిరిబాబును నియమిస్తే దానిని తప్పుపట్టడం అవివేకమన్నారు. ఇలాంటి వ్యక్తి బీఆర్‌ఎస్ పార్టీలో ఉంటే పార్టీకి నష్టమే అన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ధరావత్ మంగీలాల్, మాజీ సర్పంచ్ బానోత్ కుమార్, మాలోత్ కిషోర్, ఆంగోత్ మత్రు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆధ్వర్యంలో గంగమ్మ జాతర



జాతరకు తరలిపోతున్న మత్స్యకారులు

వైరా: వైరా రిజర్వాయర్‌లో చేపలు పట్టే మత్స్యకారుల ఆధ్వర్యంలో వైరా రిజర్వాయర్ వద్ద ఆదివారం గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. వర్షాలు త్వరగా పడి రిజర్వాయర్ నిండి నీటితో కళకళలాడాలని వైరా రిజర్వాయర్‌పై ఆధారపడి బతుకుతున్న మత్స్యకారులు, రైతుల జీవితాల్లో ఆనందాలు నింపాలని కోరుతూ గంగమ్మకు పూజలు నిర్వహించి మేకలు, గొర్రెలను బలి ఇచ్చారు. కార్యక్రమంలో మత్స్యకారులు బడ్డీకొట్టు సైదులు, బస్వాపురం ఖాదర్, బోయినపల్లి వెంకటేశ్వర్లు, చెరుకు సీతారాములు, వసంత కృష్ణ, మోటపోతుల భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

● బుడుగులో దూడ..



చిరుమర్రి చెరువులో బురదలో ఇరుక్కుపోయిన దూడను బయటకు తీస్తున్న రైతులు

ముదిగొండ: ప్రాణమున్న ప్రతి జీవికి బ్రతకాలనే ఆశ కలుగుతుంది. దాహం వేయడంతో చెరువులో అడుగంటిన నీటిని చూసి దాహం తీర్చుకునేందుకు అందులోకి పరుగెత్తింది. దీంతో నీటిని తాగకముందే బుడుగులో ఇరుక్కుపోయింది. నాలుగు గంటల పాటు శ్రమించినా తనంతట తాను రాలేకపోయింది. నల్లటి మట్టిలో కలిసిపోయి ఉండడంతో అటుగా వెళ్లే రైతులు చూసి దూడ ప్రాణాలు కాపాడేందుకు విశ్వ ప్రయత్నాలు చేసి బయటకు తీశారు. ఇదంతా ముదిగొండ మండలం, చిరుమర్రి చెరువులో ఓ లేగదూడ బురదలో ఇరుక్కుపోయిన దృశ్యాలను సాక్షి కెమెరాకు చిక్కాయి.

చెరువుకట్టపై చెట్లు నరికివేత

పట్టించుకోని అధికారులు

కొణిజర్ల: కొణిజర్ల పెద్ద(చీకటి) చెరువు కరకట్టపై ఉన్న మర్రి, తాటి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేయించారు. చెరువు కరకట్టపై ఉన్న అక్కమహాదేవి గుడి పక్కనే ఉన్న మర్రిచెట్టు, కరకట్టకు మరో వైపున ఉన్న మర్రిచెట్టును నరికి వేయించారు. కోతులు వస్తున్నాయని ఓ రైతు చెట్లు నరికించాడని స్థానిక రైతులు చెబుతున్నారు. దాదాపు వంద ఏళ్ల కాలం నుంచి ఉంటున్న చెట్లు.. ఎంతో మంది రైతులకు, గుడికి వచ్చే భక్తులకు నీడనిచ్చేవి. వీటిని నరికివేయడంపై రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మరో రైతు చెరువు కరకట్టపై ఉన్న తాటి చెట్లను సైతం నరికించేశాడు. కరకట్టకు బలాన్నిచ్చే తాటి చెట్లను నరికివేయడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెట్లు నరికి రెండు రోజులు గడుస్తున్నా అటు ఐబీ అధికారులుగానీ, ఎక్సైజ్ అధికారులు గానీ అటువైపు తిరిగి చూడలేదని రైతులు అంటున్నారు. అధికారులు తక్షణమే స్పందించి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



కరకట్టపై నరికి పడవేసిన తాటి చెట్లు



కొణిజర్ల చెరువు కరకట్టపై నరికించిన మర్రిచెట్టు



అక్క మహాదేవి గుడి వద్ద నరికివేసిన మర్రిచెట్టు

ఇంత నిర్లక్ష్యమా..?

- విద్యుత్ సరఫరా తొలగించి వదిలేసిన ట్రాన్స్‌ఫార్మర్..
- మోటార్లకు విద్యుత్ సరఫరా లేక రైతుల గగ్గోలు



పెద్దకోరుకొండి, బస్వాపురం రోడ్డు పక్కన అసంపూర్తిగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

కల్లూరురూరల్: మండలంలోని పెద్దకోరుకొండి నుంచి బస్వాపురం వెళ్లే రోడ్డులో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు సత్వరమే విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు. పెద్దకోరుకొండి నుంచి బస్వాపురం వరకు సుమారు మూడు కిలోమీటర్ల వరకు రూ.4 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డును నిర్మించారు. గతంలో ఈ రోడ్డుకు కొద్దిదూరంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డుకు సమాంతర ఎత్తులో ఉండటంతో ప్రజలు విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదముంది. ఈ క్రమంలో 20 రోజుల క్రితం విద్యుత్ సరఫరా నిలిపివేశారు. రోడ్డు పనులు పూర్తికాగానే ఎత్తుగా దిమ్మె ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చాల్సిన కాంట్రాక్టర్ పట్టించుకోలేదు. విద్యుత్‌శాఖ సిబ్బంది కూడా ఈ విషయాన్ని విస్మరించారు. మరీ ట్రాన్స్‌ఫార్మర్‌కు అనుసంధానంగా రైతులు విద్యుత్ మోటార్ల ఆధారంగా వ్యవసాయం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా రైతులు దుక్కులు దున్ని వరి నార్లు వేసుకునే సమయం ఆసన్నమైంది. ఈ సమయంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు తొలగించిన విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సత్వరమే ఒక దిమ్మె ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర బిగించి విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.
ఈ విషయమై విద్యుత్ ఏఈ తిరుపతయ్యను వివరణ కోరగా.. రైతులు ఆందోళన చెందవద్దని ఈ విషయాన్ని ఉన్నతాధికారు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

తీన్మార్ మల్లన్నకు ఓటేయండి..



వాకర్స్‌ను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి ఆశీర్వదించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కోరారు. స్థానిక జేవీఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఆదివారం ఉదయం మార్నింగ్‌వాక్‌లో వాకర్స్‌తో ముచ్చటించారు. విద్యావంతుడు, సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, ఎండి కమల్‌పాషా, గాదె చెన్నారావు, దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతిరెడ్డి, వీరివాడ నాభూషణం, టోపీ శ్రీను, పింగళి సామేలు, దోమ ఆనంద్, గోపాలరావు, కుమారి పాల్గొన్నారు.

ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి



మర్లపాడులో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

వేంసూరు: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పర్స రాంబాబు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మర్లపాడులో పట్టభద్రులను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భీమిరెడ్డి బాలకృష్ణరెడ్డి, నాగసురేంద్రరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, గొర్ల ప్రభాకర్‌రెడ్డి, మాదిరాజు శ్రీనివాస్ చల్లా అప్పిరెడ్డి, కిన్నెర మహేష్, సీతారాములు, అప్పారావు మాదవాచారి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999–20లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షేక్.సైదులు, మారిస్, లక్ష్మణ్, వెంకటేశ్వరరావు, పావని, శైలజ, అయినాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈఏపీ సెట్‌లో ప్రతిభ చాటిన సాయికౌశిక్ రెడ్డి



సాయికౌశిక్‌రెడ్డి

మధిర: తెలంగాణా ఇంజనీరింగ్‌లో ప్రవేశ పరీక్ష 2024లో నిర్వహించిన తెలంగాణ ఈఏపీ సెట్‌లో మధిర పట్టణానికి చెందిన రేగళ్ల సాయి కౌశిక్ రెడ్డి ప్రతిభను కనపర్చి 816 ర్యాంక్ సాధించాడు. ఈ సంవత్సరం మొత్తం 2,50,000 పైగా విద్యార్థులు ఎంట్రన్స్ పరీక్ష రాయగా అందులో సాయి కౌశిక్‌రెడ్డి ఉత్తమ ర్యాంక్ సాధించడం పట్ల పలువురు అభినందించారు. ఇప్పటికే ఈ విద్యార్థి జేఈఈమెయిన్స్ 2024 సంవత్సరంలో 99.75 ఆల్ ఇండియా ఉత్తమ ర్యాంక్ సాధించాడు. తండ్రి బ్రహ్మారెడ్డి మధిర మండలం ఖమ్మంపాడు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.

సుందరయ్య జీవితం నేటితరానికి ఆదర్శం

ఘనంగా సుందరయ్య వర్ధంతి



వైరా: మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా: నేటితరం యువకులు, రాజకీయ నాయకులకు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరాలో సుందరయ్య వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. సుందరయ్య తన జీవితంలోని చివరి క్షణాల వరకు పోరాడిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, రామారావు, నరసింహారావు, బత్తిరన్న, శ్రీనాద్, విద్యాసాగర్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

కల్లూరు: సుందరయ్య వర్ధంతిని కల్లూరులో సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి.. ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సోమలింగారెడ్డి ఆస్పత్రి, డాక్టర్ రాధాకృష్ణమూర్తి ఆస్పత్రి, డాక్టర్ మాధవి ఆస్పత్రిలలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, సీఐటీయూ నాయకులు శ్రీనివాసరావు, ఐద్వా కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, మండల కమిటి సభ్యుడు నరసింహారావు పాల్గొన్నారు.



సత్తుపల్లిరూరల్: మాట్లాడుతున్న శ్రీనివాసరావు

సత్తుపల్లిరూరల్: మండలంలో సుందరయ్య వర్ధంతి వేడుకలను సీపీఎం పట్టణ, రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజబాబు, సర్వేశ్వరరావు, మోరంపూడి వెంకట్రావు, కుమారస్వామి, జగన్నాథం, వేలాద్రి, బడేమియా, సైదా, శ్రీను, శ్రీనివాసరావు, నారాయణ, నగేష్, వెంకటేశ్వరరావు, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడ మండల కార్యాలయం, స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో సుందరయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర్ మాట్లాడారు. కార్యక్రమంలో గోపాలపేట సర్పంచ్ మోహన్‌రావు, మండల కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, మస్తాన్, నరేష్, సైదులు, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించి.. ఆయన చిత్రపటానికి పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరావు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, బసవయ్య, సుబ్బారెడ్డి, హనుమంతరావు, శ్యామలరావు, తదితరులున్నారు.



ముదిగొండలో సుందరయ్యకు నివాళులు అర్పిస్తున్న నాయకులు

బోనకల్: మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతలచెర్వు కోటేశ్వరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాగేశ్వరరావు, పంతు, నరేష్, కోటేశ్వరరావు, వీరబాబు, శ్రీనివాసరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య39వ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్‌ఎంపీపీ మంకెన దామోదర్, నాయకులు బట్టు రాజు, ఇరుకు నాగేశ్వరరావు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి మెట్టెల సతీష్, వేల్పుల భద్రయ్య, నెమలి సైదులు, వేల్పుల లక్ష్మయ్య, గునగంటి మధు, కటారి హుస్సేన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.